**Series OSS** | **Code No. 7**

Roll No. | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **4** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the student will read the question paper only and will not write any answer on the answer script during this period.

# TELUGU

# తెలుగు

*Time allowed : 3 hours* | *Maximum Marks : 100*

*సమయము : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 100*

'ఎ' విభాగం

**1.** (అ) ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానికి గణవిభజన చేసి పద్యలక్షణాలతో సమన్వయం చేయండి : *1×5=5*

(i) వెలందుల్దానును గూఢరత్నసికతాన్వేషంబుగావించుచున్.

(ii) అన్నదీకన్యకఖిలభాగ్యములు గలుగ.

(ఆ) క్రింది అలంకారాలలో రెండింటిని సోదాహరణంగా వివరించండి : *2×5=10*

(i) అర్థాంతరన్యాసాలంకారం

(ii) ఉపమాలంకారం

(iii) క్రమాలంకారం

**2.** ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి : 7

Sacrifice, love, compassion and forbearance are the good human qualities that should be fostered, shedding jealousy, hatred, ego and anger which are animal qualities. What is the use of being born as a man and leading a life of birds and beasts. One should strive only to do good deeds which alone will lead to liberation. Body, mind and intellect should be used for the benefit of society and not for selfish purposes. One may be a scholar, an authority holding high position, a scientist or a rich man, if he has no character all other acquisitions are of no use at all.

'బి' విభాగం

**3.** క్రింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానం రాయండి : *5×2=10*

నన్నయకు పూర్వమే తెలుగులో దేశికవితా స్రవంతి రూపొంది చాళుక్యరాజుల ఆదరాభిమానములతో పెంపొందినదని తెలియుచున్నది. చాళుక్యరాజులు దేశీయాభిమానము కలవారు కావుననే ఆనాడు వ్యవహారములోనున్న తెలుగుభాషలో శాసనములు వేయించినారు. ఆ శాసనములలో దేశీయచ్ఛందో రీతులలో రచింపబడిన తరువోజ, సీసము, మధ్యాక్కర అను పద్యములే కన్పట్టుచున్నవి. ఈ దేశిపద్యములను ఆదరింపని కారణమున తరువాత క్రీ.శ. 10వ శతాబ్ది నుండి తెలుగులో మార్గ పద్ధతికి చెందిన వృత్తములు వ్యాప్తిలోనికి వచ్చినట్లు తోచును. నన్నయకు పూర్వము ప్రజల నోళ్లలో వెలసియుండిన పదగేయ రూపమైన దేశికవితకు పండితాదరణ, లక్షణవ్యవస్థితి లేక గ్రంథరూపమున మనకు దక్కలేదు. నన్నయ భారతానువాద కారణముగా తెలుగు సాహిత్యమున మార్గకవితా పద్ధతిని నెలకొల్పినాడు. చంపూకావ్యనిర్మాణపద్ధతి, సంస్కృత వృత్త సమాదరణ, తత్సమ పదబాహుళ్యము వీని సమాహార రూపమైన కవిత్వమునకే మార్గపద్ధతియని పేరు.

*ప్రశ్నలు :*

(i) చాళుక్య రాజులనాటి శాసనములలో కన్పట్టు పద్యములేవి ?

(ii) మార్గపద్ధతికి చెందిన వృత్తము లెప్పటి నుండి వ్యాప్తిలోనికి వచ్చినవి ?

(iii) దేశికవితా స్రవంతి ఎప్పుడు రూపొంది ఎట్లు పెంపొందినది ?

(iv) మార్గకవితా పద్ధతి అనగానేమి ?

(v) దేశికవిత మనకు గ్రంథరూపమున దక్కక పోవుటకు కారణములేవి ?

'సి' విభాగం

4. ఈ క్రింది వానిలో ఏదేనా ఒకవిషయావన్ని గురించి 200 పదాల్లో వ్యాసం రాయండి : *1×10=10*

(i) పొదుపు - దాని ఆవశ్యకత

(ii) కుటీర పరిశ్రమలు

(iii) విద్యార్థులు - విజ్ఞాన యాత్రలు

'డి' విభాగం

5. ఈ క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని వివరించండి : *1×4=4*

(i) మార్క్సిజం ఏ ఒక్కదానికో, ఏ ఒక్క సంఘానికో పరిమితమైన సిద్ధాంతం కాదు.

(ii) తస్సాదియ్యా ! అప్పటి ఫోటోగ్రాఫర్లే నయం.

6. క్రింది వానిలో రెండింటికి సమాధానం రాయండి : *2×5=10*

(i) అనువాద అవసరాలను వివరించండి.

(ii) అభ్యుదయ కవితావేశం వల్ల కవిత్వంలో వచ్చిన మార్పులు.

(iii) అన్నపూర్ణపెండ్లిని గురించి జరిగిన చర్చ.

7. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) సీతారామ రాజు సాధించిన విజయాలు.

(ii) మన్నెం విప్లవంలో గంటం దొర పాత్ర.

**8.** ఈ క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి : *1×8=8*

(i) వీణావాదన వేళలన్ ఘుమ ఘుమావిర్భూతి నింపన్, జగ
త్ప్రాణాచంచల తైల శూన్య నవదీపశ్రేణికాపాదియై
రాణింపన్, ముఖలక్ష్మికిన్ ముకురమైరంజిల్ల, లేఁబట్టికిన్
మాణిక్యాయతనంబొనర్చె గిరి యాత్మశ్రీప్రభావంబునన్

(ii) సిరి గలవానికెయ్యెడలఁ జేసినమేలది నిష్ఫలంబగున్
నెఱి గుఱి గాదు, పేదలకు నేర్పునఁజేసిన సత్ఫలంబగున్
వఱపున వచ్చిమేఘుఁడొక వర్షము వాడిన చేలమీదటం
గురిసినఁగాక యంబుధులఁగుర్వఁగనేమి ఫలంబు భాస్కరా !

**9.** క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాలను వివరించండి : *1×4=4*

(i) నిన్ గెలిపించెన్ సిరికల్మినంచు నగుచుంగ్రీడింతు రబ్బాలతోన్.

(ii) గుత్తునాముత్యాలసరములు - కూర్చుకొని తేటైన మాటల.

**10.** క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) గిరిక బాల్య వృత్తాంతం.

(ii) గురజాడ తెనుగు సాహిత్యంలో తెచ్చిన మార్పులు.

**11.** ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) నాటకలక్షణాలను తెల్పి ఏ దేని ఒకనాటకాని పరిచయం చేయండి.

(ii) శతక లక్షణాలను తెల్పి ఒక భక్తి శతకాన్ని గురించి వివరించండి.

**12.** క్రింది వారిలో ఇరువురిని గూర్చి పరిచయం చేయండి : *2×4=8*

(i) చేమకూర వెంకటకవి

(ii) ధూర్జటి

(iii) కందుకూరి వీరేశలింగం పంతులు